

# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి : 3 | సంచిక : 360 | ఆగస్టు 31 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# సీతకుంటలో సైలెంట్.. పెద్దకోడేపాకలో వైలెంట్!

- సీతకుంట భూ వ్యవహారంలో చర్యలు లేకపోవడమే అక్రమార్కులకు ధైర్యమా..?
- గతంలో కబ్జా ఆరోపణలపై కొరడా ఝుళిపించకపోవడంతో.. ఇప్పుడు పెద్దకోడెపాకలోనూ అదే పరిస్థితా..?
- ప్రభుత్వ భూములపై పెద్దల కన్ను.. రెవెన్యూ అధికారుల నజరేది?!
- 632, 633 సర్వే నంబర్ల భూమి ఎవరిది..? ప్రభుత్వ భూమైతే రక్షణ ఎక్కడ..?
- సర్వే నంబర్లలో సీక్రెట్ గేమ్..ప్రభుత్వ భూమిపై ఎవరి కన్ను?!
- ప్రభుత్వ భూమి పరిరక్షణ గాలికేనా..? అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?!
- ప్రజల ఆస్తిపై అక్రమార్కుల కన్ను..చూస్తూ ఊరుకుంటున్న రెవెన్యూ శాఖ!
- రక్షణ బోర్డు మాయం.. భారీగా మట్టి తవ్వకాలు.
- అధికారుల మౌనమే అనుమానాలకు తావిస్తోందా..?
- ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే మౌనం వహిస్తే..అక్రమార్కులకు అడ్డెవరు..?




**మన దునియా,శాయంపేట:ఆగస్టు 30:**

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రభుత్వ భూముల రక్షణపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మండల కేంద్రంలోని సీతకుంట భూ వ్యవహారంలో కబ్జా ఆరోపణలపై అధికారులు ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదనే విమర్శలు ఉండగానే తాజాగా మండలంలోని పెద్దకోడెపాక శివారులోని 632, 633 సర్వే నంబర్ల భూముల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.దీంతో గతంలో జరిగిన పరిణామాలే మళ్లీ పునరావృతమవుతున్నాయా..? అన్న అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

సీతకుంటలో చర్యలు లేవు.. ఇప్పుడు పెద్దకోడెపాకలోనూ అదే దృశ్యమా..?

మండల కేంద్రంలోని సీతకుంట భూ వ్యవహారంలో కబ్జా ఆరోపణలు వెలువడిన సమయంలో రెవెన్యూ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.అయితే తమకు తెలిసిన మేరకు కబ్జా ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తిపై చర్యలు కనిపించలేదని పలువురు అంటున్నారు.అప్పుడు చర్యలు తీసుకోలేదు.. ఇప్పుడు ఏం చేస్తారులే”

(మిగతా 2వ పేజీలో..)

## భారతీయులకు ఉజ్బెకిస్థాన్ గుడ్ న్యూస్.. 30 రోజుల వీసా ఫ్రీ ప్రయాణం

- పర్యాటకం, వాణిజ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఉజ్బెకిస్థాన్ నిర్ణయం
- గతేడాది తొలిసారి 1 బిలియన్ డాలర్లు దాటిన ద్వైపాక్షిక వాణిజ్యం
- భారత్ తమకు నమ్మకమైన భాగస్వామి అని చెప్పిన ఆ దేశ అధ్యక్షుడు
- ప్రధాని మోదీ తాష్కెంట్ పర్యటనలో వెలువడిన ఈ కీలక ప్రకటన

భారత పౌరులకు ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. భారతీయులకు 30 రోజుల పాటు వీసా రహిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించింది. ఇరు దేశాల మధ్య పర్యాటకం, వ్యాపార సంబంధాలు, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీతో ఆ దేశ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ జరిపిన ఉన్నత స్థాయి చర్చల అనంతరం ఈ ప్రకటన



## నేడే వెలిగొండకు కృష్ణమ్మ పరుగులు.. దశాబ్దాల కలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

- నేడే వెలిగొండ ఫేజ్-1 ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాల విడుదల
- మూడు దశాబ్దాల కరువు ప్రాంత రైతుల కల సాకారం
- సాగు, తాగునీటితో పాటు ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- నిర్వాసితులకు వేగంగా పరిహారం అందించిన కూటమి ప్రభుత్వం



మార్కాపురం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల

(మిగతా 2వ పేజీలో..)

## వికారాబాద్ రైల్వే పనులను పరిశీలించిన కేంద్రమంత్రికిషన్ రెడ్డి

**మన దునియా,వికారాబాద్ జిల్లా:ఆగస్టు30**

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ లో భాగంగా రూ”27 కోట్లతో స్టేషన్లో చేపట్టిన వివిధ పనులను పరిశీలించి పనుల పురోగతిపై రైల్వే అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులను నాణ్యతా ప్రమాణాల తో, నిర్ణీత సమయం లో పూర్తి చేయాలని

(మిగతా 2వ పేజీలో..)




## బిజెపి గూటికి కొండ సురేఖ ?

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 30**

తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పోరుకు తెరలేస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు, ముఠా తగదాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మక అడుగులు వేస్తున్న ట్లు తెలుస్తుంది, ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న కొండ సురేఖ,గతంలో బీఆర్ఎస్ శ్రేణులతో తీవ్రస్థాయిలో శత్రుత్వం పెంచుకొని ఆ పార్టీని వీడి రావడం బిఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేయడం తో తిరిగి కెసిఆర్ గూటికి వెళ్లే పరిస్థితి లేదు, ఆ తలుపులు పూర్తిగా మూసుకుపో యాయి ఇక మిగిలిన ఒకే ఒక ప్రధాన జాతీయ పార్టీ బిజెపి, ప్రస్తుత రాజ కీయ సమీకరణల్లో కొండ సురేఖకు బీజేపీ పార్టీ



(మిగతా 8వ పేజీలో..)

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## వికారాబాద్ రైల్వే పనులను పరిశీలించిన కేంద్రమంత్రికిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ తో పాటు తెలంగాణ లోనే 42 రైల్వే స్టేషన్ లు ఏకకాలంలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో కవచ్ టెక్నాలజీ ద్వారా ప్రమాదాల నివారణ కు దోహదపడుతుం దన్నారు. బుల్లెట్ ట్రైన్ మన తెలంగాణకు వస్తే దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ నిలుస్తుందన్నారు. బుల్లెట్ ట్రైన్ నడవడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా నివారించవ చ్చ అన్నారు. గతంలో రైళ్లు ఎక్కితే ముక్కు మూసుకొని ప్రయాణం చేయవల సిన పరిస్థితి ఉండే దని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ప్రభుత్వం హయాం లో రైల్వే శాఖలో పరిస్థితులు పూర్తిగా మారిపోయా యని తెలిపారు. రైళ్లలో పరిశుభ్రతను పాటిస్తున్నామని అన్నారు. ప్రయాణికులకు మరిన్ని మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణలో రైల్వే రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

## బిజెపి గూటికి కొండ సురేఖ ?

(మొదటి పేజీ తరువాయి)

వైపు చూడక తప్పని పరిస్థితి నెలకొంది, ప్రస్తుతం వరంగల్ జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న మంత్రి కొండా సురేఖ చుట్టూ రాజకీయాలు వేగంగా మారుతు న్నాయి. ఒకవేళ కాంగ్రెస్ అధిష్టానం సురేఖపై క్రమశిక్షణా వేటు వేస్తే, ఆమెను తమ గూటికి చేర్చుకో వాలని కమలం నాయకత్వం గుట్టు చప్పుడు కాకుండా చక్రం తిప్పుతున్నట్లు సమాచారం.పీసీసీ క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా మంత్రి కొండా సురేఖ ను కేబినెట్ నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు జోరందుకున్నాయి. ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న బీజేపీ అగ్రనాయకత్వం, ఆమెకు ఆహ్వానం పలికేందుకు సిద్ధమై నట్లు సమాచారం. ఢిల్లీ బీజేపీ పెద్దలతో మంచి సంబంధాలు న్న తెలంగాణకు చెందిన ఒక ముగ్గురు ఎంపీల్లో ఒకరు ఇప్ప టికే కొండా మురళితో రహస్యంగా సంప్రదిం పులు జరుపుతున్నా రనే ప్రచారం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. సెప్టెంబరు 3 లేదా 4వ తేదీల్లో కాంగ్రెస్ అధిష్టానం కొండా సురేఖపై తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశముంది. ఒకవేళ సురేఖపై వేటు పడితే... కొండా ఫ్యామిలీ కాంగ్రెస్‌లో నే కొనసాగుతుందా? లేక కమలం తీర్థం పుచ్చుకుని హస్తం పార్టీకి షాక్ ఇస్తుందా? అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠగా మారింది. తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీజేపీకి బలమైన పునాదులు ఉన్నాయి. గడిచిన ఎన్నికల్లో ఈ ప్రాంతా ల నుంచే ముగ్గురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు విజయం సాధించారు. అయితే, ఒకప్పుడు హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో బీజేపీకి మంచి ఆదరణ ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత సరైన మాస్ లీడర్ లేకపోవడంతో ఆ జిల్లాలో పార్టీ గ్రాఫ్ పడిపోయింది. ఇప్పుడు కొండా దంపతుల రూపంలో ఒక బలమైన మాస్ లీడర్‌షిప్‌ను తమ వైపు తిప్పుకోవడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తిరిగి జెండా పాతాలని బీజేపీ భావిస్తోంది.

## భారతీయులకు ఉజ్బెకిస్థాన్ గుడ్ న్యూస్.. 30 రోజుల వీసా ఫ్రీ ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

వెలువడింది.ప్రధాని మోదీతో భేటీ సందర్భంగా మిర్జియోయెవ్ మాట్లాడుతూ.. భారత్ తమకు 'నమ్మకమైన వ్యూహాత్మక భాగస్వామి' అని అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. "గతేడాది తొలిసారిగా మన ద్వైపాక్షిక వాణిజ్యం 1 బిలియన్ డాలర్ల మార్కును దాటింది. గత కొన్నేళ్లుగా ఇరు దేశాల సంయుక్త సంస్థల సంఖ్య ఏడు రెట్లు పెరిగింది. ప్రస్తుతం భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య వారానికి 14 ప్రత్యక్ష విమాన సర్వీసులు నడుస్తున్నాయి" అని ఆయన వివరించారు.ఈ వీసా ఫ్రీ నిర్ణయంతో భారత పర్యాటకులు, వ్యాపారులకు ప్రయాణం మరింత సులభతరం కానుంది. కేవలం రాజకీయ, దౌత్యపరమైన సంబంధాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక బంధాన్ని కూడా పటిష్ఠం చేసుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి సెంటర్ ఫర్ ఇండియన్ కల్చర్, మహాత్మా గాంధీ సెంటర్ ఫర్ ఇండియన్ స్టడీస్ వంటి సంస్థలు సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతున్నాయని మిర్జియోయెవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఉజ్బెకిస్థాన్‌లో యోగాకు విశేష ఆదరణ లభిస్తోందని, 2018లోనే ప్రత్యేకంగా యోగా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఉజ్బెకిస్థాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1992 మార్చి 18న భారత్‌తో దౌత్య సంబంధాలు ప్రారంభమయ్యాయి. 2011లో ఈ బంధం వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది. ప్రధాని మోదీ 2015 తర్వాత ఉజ్బెకిస్థాన్‌లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. తన పర్యటన ముగించుకున్న అనంతరం మోదీ, కిర్గిజ్ అధ్యక్షుడు సాదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బిష్కెక్‌కు చేరుకున్నారు.

# సీతకుంటలో సైలెంట్.. పెద్దకోడెపాకలో వైలెంట్..

(మొదటి పేజీ తరువాయి)

అనే ధోరణి అక్రమార్కుల్లో ఏర్పడిందా..? అందుకే ప్రభుత్వ భూములపై వరుసగా కన్ను పడుతోందా..? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

632, 633 సర్వే నంబర్లు.. ఇంతకీ భూమి ఎవరిది..?

పెద్దకోడెపాక శివారులోని 632, 633 సర్వే నంబర్ల భూములపై అసలు హక్కుదారు ఎవరు..? అవి ప్రభుత్వ భూములా..? ప్రైవేటు భూములా..? ప్రభుత్వ భూములైతే ప్రస్తుతం వాటి రక్షణ బాధ్యత ఎవరిది..? ప్రైవేటు భూములైతే యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలు ఏమిటి..? అన్నది రెవెన్యూ రికార్డుల ఆధారంగా అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.ఇన్నాళ్లుగా పెద్ద బండలు,రాళ్లు, రప్పలతో ఉన్న ఈ భూములపై ఒక్కసారిగా ఆసక్తి పెరగడానికి కారణమేంటి..? ఆర్థికంగా బలమైన వ్యక్తుల చేతుల్లోకి భూములు వెళ్లే ప్రయత్నం జరుగుతోందా..? అన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ బోర్డు ఏమైంది..?

ఈ భూములు ప్రభుత్వ భూములని సూచిస్తూ గతంలో రక్షణ బోర్డు ఏర్పాటు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.అయితే ప్రస్తుతం ఆ బోర్డు కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వ భూమికి సంబంధించిన బోర్డు ఎలా మాయమైంది..?ఎవరు తొలగించారు..?ఎప్పుడు తొలగించారు..?అధికారులకు సమాచారం ఉందా..?అన్న ప్రశ్నలకు రెవెన్యూ శాఖ సమాధానం చెప్పాల్సి ఉంది.బోర్డు తొలగిపోయిన తర్వాత మళ్లీ ప్రభుత్వ భూమిగా సూచించే బోర్డు ఏర్పాటు చేయాలని కోరినా ఎందుకు ఏర్పాటు చేయలేదన్న ప్రశ్న కూడా స్థానికుల నుంచి వినిపిస్తోంది.

ఒక భూమికి రక్షణ.. మరో భూమికి ఎందుకు లేదు..?

కస్తూర్బా పాఠశాల ఎదురుగా ఉన్న భూమికి సిమెంట్ పోల్స్‌తో రక్షణ కల్పించిన అధికారులు అదే పరిధిలోని 632, 633 సర్వే నంబర్ల భూములకు ఎందుకు రక్షణ కల్పించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమి అయితే రక్షణ ఎందుకు లేదు..? రక్షణ లేకపోతే భవిష్యత్తులో భూమి ఆక్రమణకు గురికాకుండా అధికారులు ఏ చర్యలు తీసుకున్నారు..? అన్నది తేలాల్సి ఉంది.

మట్టి తవ్వకాలు.. అనుమతులు ఉన్నాయా..?

ఈ భూముల్లో భారీగా మట్టి తవ్వకాలు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.మట్టి తవ్వకాలకు సంబంధించి అనుమతులు ఉన్నాయా..?ఏ శాఖ అనుమతి ఇచ్చింది..? ఎంత పరిమాణంలో మట్టి తవ్వారు..? ఎక్కడికి తరలించారు..? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అనుమతులు లేకుండా తవ్వకాలు జరిగితే బాధ్యులపై చర్యలు ఏమిటి..? అనేది కూడా ఇప్పుడు ప్రశ్నగా మారింది.

రెవెన్యూ మౌనం.. అక్రమార్కులకు వరమా..?

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ శాఖ అధికారులు మౌనం వహిస్తే భూములపై కన్నేసే వారికి అదే అవకాశంగా మారుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సీతకుంట వ్యవహారంలోనే కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇప్పుడు పెద్దకోడెపాకలో ఇలాంటి ఆరోపణలకు ఆస్కారం ఉండేదా..? గత వ్యవహారంలో చర్యల లేమిలేకనే తాజా వ్యవహారానికి ధైర్యాన్నిచ్చిందా..?అనే ప్రశ్నలు స్థానికులను వేధిస్తున్నాయి.

ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లా.. అధికారుల నిర్లక్ష్యమా..?

ప్రభుత్వ భూముల రక్షణ విషయంలో అధికారులు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా రికార్డుల ప్రకారం వ్యవహరించాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వ భూములను కాపాడటానికే రెవెన్యూ అధికారులు ఉన్నారా..? లేక రాజకీయ, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల ముందు మౌనం వహించేందుకా..? అన్న ఘాటు విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇవి స్థానికుల ఆరోపణలు మాత్రమే. వీటిపై సంబంధిత రెవెన్యూ అధికారులు అధికారికంగా స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

ఇంతకీ ఆ భూమి ఎవరిది..?

632, 633 సర్వే నంబర్ల భూములపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి భూమి స్వరూపం, హద్దులు,యాజమాన్య హక్కులు, ప్రభుత్వ రికార్డులు,గతంలో ఏర్పాటు చేసిన రక్షణ బోర్డు తొలగింపు,మట్టి తవ్వకాల అనుమతులు వంటి అంశాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు. సీతకుంటలో జరిగిన పరిణామాలకు ముగింపు పలకకముందే పెద్దకోడెపాకలో మరో భూ వివాదం తెరపైకి వచ్చిందా..? ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కన్ను పడుతుంటే రెవెన్యూ అధికారుల నజరేది..? ప్రభుత్వ భూమి అయితే కాపాడాల్సిందే.. ప్రైవేటు భూమి అయితే హక్కులు తేల్చాల్సిందే..?అక్రమం జరిగితే చర్యలు తీసుకోవాల్సిందే..? సీతకుంట విషయం పై కబ్జా దారుణ్ణి శిక్షిస్తే ఇలాంటి ప్రభుత్వ భూముల పై ఎలాంటి కబ్జా జరకగకుండా, అక్రమార్కులకు తావివ్వకుండా ఉండేదని మండల ప్రజలు రెవిన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేడే వెలిగొండకు కృష్ణమ్మ పరుగులు.. దశాబ్దాల కలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

నిరీక్షణకు తెరపడనుంది. కరువు నేల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం లిఖిస్తూ, వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు జాతికి అంకితం చేయనున్నారు. తన చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ ప్రాజెక్టును, తానే ప్రారంభించే అరుదైన అవకాశం చంద్రబాబుకు దక్కింది. లక్షలాది మంది రైతుల సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమంతో పశ్చిమ ప్రకాశం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి కృష్ణా జలాలను తరలించే ఈ బృహత్తర ఘట్టానికి సర్వం సిద్ధమైంది. ఫీడర్ కెనాల్ గేట్లను ఎత్తి, 10.7 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్ రిజర్వాయర్‌లోకి ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేయనున్నారు. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే వెలిగొండపై ప్రత్యేక దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం, గడిచిన రెండేళ్లలోనే ఈ ప్రాజెక్టు కోసం రూ.2,400 కోట్లకు పైగా ఖర్చు చేసింది. దీంతో కలగా మిగిలిపోతుందనుకున్న ప్రాజెక్టు ఇప్పుడు కళ్లముందు సాక్షాత్కరించింది. ఈ ప్రాజెక్టు పూర్తికావడంతో ప్రకాశం, మార్కాపురం జిల్లాల రైతాంగానికి సాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను పట్టిపీడిస్తున్న తీవ్రమైన ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించే కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. కృష్ణమ్మ రాకతో కరవు నేలలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్వాసితులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. కేవలం మూడు విడతల్లోనే 6,206 కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారాన్ని వేగంగా అందించింది. అదనంగా మరో రూ.169 కోట్లను కూడా ప్రకటించింది. 2019 తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకు రూ.2 లక్షల చొప్పున పరిహారం, 4,933 పశువులకు 30 రోజుల పాటు దాణా, 10 వేల కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేస్తున్నారు. నిర్వాసిత మహిళలను గౌరవించేలా చీర, పసుపు, కుంకుమ అందించాలన్న సీఎం ఆదేశాలతో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ చారిత్రక ఘట్టాన్ని 'వెలిగొండ పండుగ'గా జరుపుకునేందుకు ప్రతి గ్రామం కళకళలాడుతోంది.

# అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం పెన్షన్లు రానటువంటి బీడీ కార్మికులకు అప్లై చేసుకోవడానికి దరఖాస్తులు ఆప్షనే ఇవ్వాలి

మోస్రా మండలం ఆగస్టు 30 మన దునియా:

నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ) ఆధ్వర్యంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా కటాఫ్ డేట్ ను తొలగించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే జీవన భృతిని 4,016 రూపాయల కాడికి ఇస్తానని, ప్రస్తుతం 2,016 రూపాయలు పొందుతున్న వారికి కూడా పెంచి 4,016 చొప్పున ఇస్తానని వాగ్దానం చేసి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇవ్వకుండా బీడీ కార్మికులకు మోసం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అట్లాగే పంద్రాగస్టు నుండి తెలంగాణలో కొత్తగా 2 లక్షల 50 వేలు పింఛన్లను ఇస్తామని ప్రకనలు చేసి ఇప్పుడు దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తున్నామని పింఛన్ల కోసము అప్లై చేసుకోవాలని చెప్పడం జరుగుతుందని అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్ ఫారం లో వితంతు, ఒంటరి మహిళలు,గీతా కార్మికులు, చేనేత కార్మికులు,ఫైలేరియా, డయాలసిస్, అంగవైకల్యము తదితర ఏడు రకాల కేటగిరిల వారికి మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారని దానిలో బీడీ కార్మికులకు చేర్చకపోవడం పెద్ద మోసం అని ఈ మోసాన్ని బీడీ కార్మికులు సహించరని గతంలో కూడా కేసీఆర్ ఇదే విధంగా బీడీ కార్మికులకు మోసం చేస్తే అప్పుడు జరిగిన ఎన్నికల్లో ఓడించి ఆయనను ఫామ్ హౌస్ కే పరిమితం చేశారు.



రేవంత్ రెడ్డి కూడా బీడీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అందరికీ 4016 రూపాయలు పింఛన్లను ఇవ్వనట్లయితే కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని బి. మల్లేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బీడీ కార్మికులు కళ్యాణి, లక్ష్మి, జ్యోతి, గంగమణి, సునంద,వరలక్ష్మి తదితరులతో పాటు బీడీ కార్మికులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు రూ.99.60 లక్షల నిధులు









- **వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి**
- **ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొసీడింగ్స్ అందజేత**

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు.నియోజకవర్గంలోని జక్రాన్‌పల్లి, నిజామాబాద్ రూరల్, మోపాల్, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి మొత్తం రూ.99.60 లక్షల విలువైన ప్రొసీడింగ్స్ పత్రాలను సంబంధిత గ్రామాల ప్రతినిధులకు అందజేశారు.ప్రజల అవసరాలను నేరుగా గుర్తించి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సామాజిక సంఘ భవనాలు, ఆలయాలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, బోర్‌వెల్లు, పబ్లిక్ టాయిలెట్లు తదితర పనులకు నిధులు మంజూరు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**జక్రాన్‌పల్లి మండలం**

మునిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, నారాయణపేట్‌లో బీసీ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, హైమాస్ లైట్ల ఏర్పాటుకు రూ.1.50 లక్షలు, తొర్లికొండలో మాదిగ సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, పడకల్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు, మాదిగ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించారు.నిజామాబాద్ రూరల్ మండలంకేశాపూర్‌లో రెడ్డి ఫంక్షన్ హాల్ ఫ్లోరింగ్ నిర్మాణానికి రూ.5 లక్షలు, జలాల్పూర్‌లో మహిళా భవనం మరమ్మతులకు రూ.1.50 లక్షలు, సీసీ డ్రైన్ స్లాబ్ నిర్మాణానికి రూ.1.50 లక్షలు మంజూరు చేశారు.

**మోపాల్ మండలం**

కులాస్‌పూర్‌లో మాదిగ సంఘ భవనానికి రూ.3 లక్షలు, మాల సంఘ భవనం మిగిలిన పనులకు రూ.3 లక్షలు, కాస్బాగ్ (టి) జగదాంబ ఆలయంలో అభివృద్ధి పనులకు రూ.3 లక్షలు, కంజర్‌లో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, మాల సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, మోపాల్‌లో చాకలి సంఘ భవనం ప్రహరీ నిర్మాణానికి రూ.3 లక్షలు కేటాయించారు.

**ధర్పల్లి మండలం**

మొబిన్ సాబ్ ( టీ) గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు తాండాలో జగదాంబ మాత ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.2.50 లక్షలు, కేశారంలో గంగపుత్ర సంఘ భవనం మిగిలిన పనులకు రూ.4 లక్షలు, బెలియా (టి) తండాలో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.5 లక్షలు, రామడుగు గ్రామ పంచాయతీ వద్ద, శివాలయం వద్ద పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి రూ.2.50 లక్షల చొప్పున రూ.5 లక్షలు, నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో సంఘ భవన షెడ్‌కు రూ.3 లక్షలు మంజూరు చేశారు.దుబ్బాక గ్రామంలో గంగపుత్ర, ఎస్సీ సంఘ భవనాలకు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షలు కేటాయించారు.

**ఇందల్వాయి మండలం**

గన్నారంలో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.5 లక్షలు, గంగపుత్ర సంఘం వద్ద బోర్‌వెల్‌కు రూ.1.20 లక్షలు, రజక సంఘం భవనం వద్ద బోర్‌వెల్‌కు రూ.1.20 లక్షలు, సిర్నాపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.5 లక్షలు, రామ్‌సాగర్ తండాలో బోర్‌వెల్ ఏర్పాటుకు రూ.1.20 లక్షలు మంజూరు చేశారు.

**అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం**

నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. సామాజిక సంఘ భవనాలతో పాటు ఆలయాలు, తండాలు, గ్రామీణ మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయడం ద్వారా అన్ని వర్గాల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి తన ప్రాధాన్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేస్తున్నారని వారు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకురావడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించడంతో పాటు వాటి అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

# పేద కుటుంబానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆపన్నహస్తం

**లింగారెడ్డి శస్త్రచికిత్సకు సీఎం సహాయనిధి నుంచి రూ.4 లక్షల ఎల్ ఓ సి**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ఆగస్టు 30 జన్నారం:**



ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన దుర్గం లింగారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమైన పరిస్థితి ఏర్పడింది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి వైద్యులు శస్త్రచికిత్సకు సుమారు రూ.4 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు.లింగారెడ్డి పేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో చికిత్స ఖర్చులు భరించే పరిస్థితి లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెంటనే స్పందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా రూ.4 లక్షల LOC మంజూరు చేయించి లింగారెడ్డి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. తమ కుటుంబం ఆపదలో ఉన్న సమయంలో స్పందించి శస్త్రచికిత్సకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు లింగారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన మండల నాయకుడు షాకీర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్లకు ఘన సన్మానం



**బోధన్ పట్టణ ప్రతినిధి ఆగస్టు 30 మన దునియా :**

బీజేపీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియమి తులైన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొలిపాక రేణుక బాలరాజు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాజులదేవి లక్ష్మీ పూజిత పవన్ కుమార్, ఫ్లోర్ సెక్రటరీలు గుంత అబ్బవ్వ, గంగాధర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వారికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు మున్సిపల్‌లో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వార్డుల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం చురుకైన పాత్ర పోషించాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, సీనియర్ నాయకులు హన్మండ్లు చారి, పప్పుల వేణు, పెరక వెంకటేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, పార్టీ నాయకులు కలిగోట కృష్ణ, గడ్డం శ్రీనివాస్, వినయ్, చరణ్, కన్నె శ్రీనివాస్, హరి, అనీల్, రవి కుమార్, కస్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షునిగా జాదవ్ ప్రవీణ్ నాయక్ ఎన్నిక

**బోధన్ అరెస్ట్ 30 (మన దునియా )**

గిరిజన విద్యార్థి సంఘం (జీవీఎస్) నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా జాదవ్ ప్రవీణ్ నాయక్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. హైదరాబాద్‌లో నిర్వహిం చిన సంఘం ముఖ్య నాయ కుల సమావేశంలో నూతన జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ లను ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొర్ర బంతిలాల్ నాయక్, ఉపాధ్యక్షుడిగా బర్మావత్ నరేష్ నాయక్ ఎన్నికయ్యారు. గిరిజన విద్యార్థుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యా, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. బంజారా సమాజ అభ్యున్నతి కోసం ఐక్యంగా పనిచేయాలని రాష్ట్ర అధ్యక్షుడు మూడ్ బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధారావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షుడు వెంకట్ బంజారా, ఇందల్ రాథోడ్, రవీందర్ నాయక్, వడిత్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## అంతర్రాష్ట్ర,దొంగ అరెస్ట్

**అంతర్రాష్ట్ర నేరస్థుడిగా**

**10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం**

**నిజామాబాద్ జిల్లా మన దుని ప్రతినిధి**




నిజామాబాద్ జిల్లా నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. సీసీ కెమెరాల నిఘా, పక్కా సమాచారంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు అంతర్రాష్ట్ర నేరస్థుడిగా పేర్కొంటున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని పర్భణి ప్రాంతానికి చెందిన షేక్ ఖయ్యూమ్ అలియాస్ రఫిక్ బేగ్ (23) ను నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడిగా గుర్తించారు. నిందితుడిపై గతంలో మహారాష్ట్రలోని కొత్వాలీ పోలీస్ స్టేషన్, కర్ణాటకలోని బీదర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిపై గతం లో కూడా పలు కేసులు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. పోలీసులకు పక్కా సమాచారం మేరకు దొంగిలించినా బంగారు ఆభరణాలు విక్రయించేందుకు నిందితుడు నిజామాబాద్ వైపు గా ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించి అప్రమత్తమైన ఆర్మూర్ రూరల్ సిఐ జాన్ రెడ్డి, ఎస్ఐ వినయ్ ఆధ్వర్యంలో నవీపేట్ రైల్వే స్టేషన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తాను దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి 10 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును చెందించిన పోలీస్ సిబ్బంది సిఐ జాన్ రెడ్డి, ఎస్ఐ వినయ్, హెడ్ కానిస్టేబుల్ నరేందర్, కానిస్టేబుల్ అనిల్, శ్రీనివాస్, కానిస్టేబుల్ నరేందర్, కానిస్టేబుల్ అనిల్, , మహిపాల్ లను ఉన్నతాధికారులు అభినధించారు.

## మెంట్రాజ్ పల్లిలో విషాదం.. గల్ఫ్ నుంచి వచ్చిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**




గల్ఫ్ నుంచి వచ్చి ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన డిచ్‌పల్లి.మండలం సుద్దపల్లి శివారులో చోటుచేసుకుంది. మెంట్రాజ్ పల్లికి చెందిన. వివరణ కోరగా . ఎస్సై ఆరిఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన గుర్రపు కిషన్ (46) ఆదివారం యానంపల్లి నుంచి సుద్దపల్లి వైపు వస్తుండగా.. యానంపల్లి గ్రామానికి చెందిన జయ్య నవీన్ స్కూటీపై అదే దారిలో వెళ్తున్నారు. అయితే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఎదుట గుంతలను తప్పించే క్రమంలో రెండు బైక్?లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కిషన్ తలకు తీవ్రగాయాలు కావడంతో భారీగా రక్తస్రావమై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గల్ఫ్ నుంచి వచ్చిన కొద్దిరోజులకే విషాదం..మృతుడు కిషన్ ఇటీవలే గల్ఫ్ దేశం నుంచి స్వగ్రామానికి వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. సుద్దులం వెళ్లి తిరిగి మెంట్రాజ్‌పల్లికి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. గల్ఫ్ నుంచి వచ్చిన కొద్దిరోజులకే రోడ్డు ప్రమాదంలో కిషన్ మృతి చెందడంతో మెంట్రాజ్‌పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## నందిపేట్‌లో జిల్లాస్థాయి యోగాసన పోటీలు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగా పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఐశ్వర్య కాళె తెలిపారు. ఈ మేరకు ప్రతినిధులు ఆదివారం వివరాలు వెల్లడించారు.యోగ కాంపిటీషన్స్ నందిపేట్?లోని ఉజ్వల హైస్కూల్‌లో..నందిపేట్‌లోని ఉజ్వల హైస్కూల్?లో 17వ జిల్లాస్థాయి యోగాసన పోటీలను నిర్వహిస్తున్నట్లు ఐశ్వర్య తెలిపారు. ఈ పోటీలు ఎనిమిదేళ్ల నుంచి నుండి 80ఏళ్ల వయస్సు ఉన్న యోగా క్రీడాకారులకు వివిధ కేటగిరీల్లో బాలబాలికలు, మహిళలు, పురుషులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే వారు ముందుగా ఆన్?లైన్?లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్ కాపీలు, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలని సూచించారు. ఈ పోటీల గెలుపొందిన క్రీడాకారులు సెప్టెంబర్ 12, 13వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన సమాచారం కోసం ఐశ్వర్య కాళె (8106420241), టీవీ ప్రవీణ్ నాయుడు, సెక్రటరీ గంగాధర్ (8074982200)లలో సంప్రదించాలని సూచించారు.



## పేదల బియ్యాన్ని దోచేస్తున్న అక్రమ వ్యాపారులు












**బోధన్ పట్టణం ఆగస్టు 30 (మన దునియా ) :**

పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు గురవుతుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, దానిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం పూర్తి స్థాయిలో అందడం లేదని ప్రజలు అంటున్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు రేషన్ షాపుల వద్ద పర్యవేక్షణ పెంచడంతో పాటు, బియ్యం తరలించే వాహనాలపై తనిఖీలు ముమ్మరం చేయాలని స్థానికులు కోరుతున్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, పేదల హక్కును కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

## ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి





**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సంఘ భవనాలు, ఆలయాలు, మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ పత్రాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆయా గ్రామాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్ (ఏ) గ్రామంలోని కోనేరు అనంత పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.4 లక్షలు, ఎస్సీ సంఘ భవనం మిగిలిన పనులకు రూ.3 లక్షలు మంజూరయ్యాయి.ధర్పల్లి మండలంలోని రజక సంఘం ఫంక్షన్ హాల్ షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు, ఆదర్శ్ నగర్‌లో గోసంగి సంఘం వద్ద కిచెన్, ఫ్లోరింగ్ నిర్మాణానికి రూ.3 లక్షలు కేటాయించారు. హొన్నాజిపేటలో ఎస్సీ మాదిగ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, రజక సంఘం భవనం మిగిలిన పనులకు రూ.3 లక్షలు మంజూరు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. . భూపతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రొసీడింగ్స్ పత్రాల అందజేత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగారెడ్డి, బాల్ రాజు, భగవాన్, శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ





**50 తులాల బంగారం చోరీ**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

మాక్లూర్, నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలో కొత్తపల్లి గ్రామంలో భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గ్రామ రేషన్ డీలర్ అయిన వేములపల్లి శ్రీను గత నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 50 తులాల బంగారాన్ని చోరీ చేశారు. అయితే బంగారం దొంగతనం చేసిన వ్యక్తులు నగదును పట్టుచీరలను వదిలి వెళ్లడం విశేషం. ఆదివారం ఉదయం రేషన్ డీలర్ ఇకు ృ, తాళాలు తెరిచి ఉండడాన్ని గమనించిన స్థానికులు అతనికి సమాచారం అందించడంతో హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరినట్లు తెలిసింది. ఈ మేరకు బాధితులు మాక్లూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా షాక్ కు గురయ్యారు. అగంతకులు చోరీ తర్వాత ఆనవాళ్లు దొరకకుండా ఉండేందుకు గాను పోలీసు డాగ్ కనిపెట్టకుండా ఉండేందుకు గాను మొత్తం ఇల్లంతా కారంపొడిని చల్లినట్లు గుర్తించారు. దాదాపు 75 లక్షల విలువైన బంగారం చోరీ కావడంతో పోలీసులు కేసు దర్యాప్తును సవాల్ గా తీసుకున్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యమే

**చనిపోయే వాళ్లను బ్రతికిస్తా... చంపడం నా సంస్కృతి కాదు**

**నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని మీనా గార్డెన్ లో నిర్వహించిన సమరభేరి సన్నాహక సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రత్యర్థులు తనపై చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, "చనిపోయే వాళ్లను బ్రతికిస్తా.. చంపడం నా సంస్కృతి కాదు" అని అన్నారు. వర్ని, కోటగిరిలో చోటుచేసుకున్న ఘటనల విషయంలో తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.బాన్సువాడ అభివృద్ధిపై మాట్లాడిన బాజిరెడ్డి.. తన హయాంలోనే బాన్సువాడ-నిజామాబాద్ డబుల్ రోడ్డు, నిజాంసాగర్ కెనాల్ లైనింగ్ తదితర అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే వాటితో పనులు పూర్తి చేసి, ప్రస్తుతం వాటి ఘనతను కాంగ్రెస్ నాయకులు తమ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. "దమ్ముంటే నిధులు తీసుకురండి.. అభివృద్ధి చేసి చూపించండి" అంటూ సవాల్ విసిరారు.బీఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని ఆయన సూచించారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో బాన్సువాడలో బీఆర్ఎస్ జెండా మళ్లీ ఎగరాలని ఆకాంక్షించారు.కార్యకర్తలు ఐక్యంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జుబేర్ అంజిరెడ్డి, మోరీల్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోటగిరి శ్రీనివాస్, కిషన్, బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ, చందూర్ సర్పంచ్ మాధవరెడ్డి, సాయిబాబా, మాజీ కౌన్సిలర్ బాడీ శ్రీను,మోచి గణేష్,శివసూరి,రమేష్,సద్దాం, నర్సింలు గౌడ్, అక్బర్, కృష్ణ మహేష్ ఇషాక్ దాసు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు,



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సెప్టెంబర్ 1 నుంచి వరుస నిరసనలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరుస నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బాజిరెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ తెలంగాణ భవన్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. అనంతరం,సెప్టెంబర్ 2 నుంచి వివిధ అంశాలపై నిరసనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.సెప్టెంబర్ 2న నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారెంటీల వైఫల్యంపై ధర్నాలు, ఇంటింటికీ 'బాకీ కార్డుల' పంపిణీ చేపట్టనున్నారు,సెప్టెంబర్ 35 రైతు సమస్యలు, సాగునీరు, విద్యుత్, వ్యవసాయ రంగ సమస్యలపై రైతు సదస్సులు, దీక్షలు నిర్వహించనున్నారు,సెప్టెంబర్ 45 మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై మహిళా గర్జన, వంటావార్పు కార్యక్రమాలు,సెప్టెంబర్ 55 ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్ కోసం విద్యార్థి, యువజన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు,సెప్టెంబర్ 6న ప్రత్యేక సదస్సులు, నిరసన ర్యాలీలు,సెప్టెంబర్ 7న ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాల సమర్పణ,సెప్టెంబర్ 8న జిల్లా కేంద్రాల్లో ప్రెస్మీట్లు, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాల అందజేత వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు

# సెప్టెంబర్ 1 నుంచి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

**మన దునియా,అమరావతి:ఆగస్టు 30**

కూటమి ప్రభుత్వం కొత్తగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి తీపి కబురు అందించింది, ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా మూడు లక్షల మందికి సామాజిక భద్రత పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో 61,92,396 మంది పింఛన్దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,693.90 కోట్లను విడుదల చేసినట్టు రాష్ట్ర పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఈ పింఛన్లను పంపిణీ చేస్తామని... కొత్తగా మంజూరైన 6,268 వితంతు లబ్ధిదారు లకు సెప్టెంబర్ 1న పింఛన్లు అందించేం దుకు ప్రభుత్వం రూ.2.51 కోట్లను విడుదల చేసినట్టు కూడా మంత్రి తెలిపారు. భర్త మరణించిన అనంతరం అర్హత కలిగిన జీవిత భాగస్వామి కి సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో స్పౌజ్ పింఛన్లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు పింఛన్ల కోసం ఈ నెల విడుదల చేసిన నిధులతో కలుపు కుని



రూ.73,506 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. నిరుపేదల సంక్షేమ మే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ నిధులను ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారులకు అంది స్తోందని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజ నాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# బీజేపీ జెండా గద్దె కూల్చివేతపై గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆగ్రహం.





**దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి.. గూండాగిరితో కాదు.**

**మన దునియా,నల్లబెల్లి,ముచ్చింపుల:ఆగస్టు 30**

నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా గద్దెను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేసిన ఘటనను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.కూల్చివేసిన బీజేపీ జెండా గద్దెను సందర్శించిన ఆయన, ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ జెండా గద్దెను కూల్చివేయడం ఒక సాధారణ ఘటనగా భావించవద్దని, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు.బీజేపీ పార్టీ ఎదుగుదలను ఓర్చుకోలేక రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేని కొందరు వ్యక్తులు చీకటి మాటున ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం వారి పిరికితనానికి నిదర్శనమని మండిపడ్డారు."దమ్ముంటే ప్రజల మధ్యకు వచ్చి రాజకీయంగా ఎదుర్కోండి.. మా కార్యకర్తల జోలికి వచ్చి, మా పార్టీ జెండాలను అవమానిస్తే మాత్రం బీజేపీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. చట్టాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలోనే సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు.గతంలో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి ఫ్లెక్సీని చింపివేసిన ఘటన చోటుచేసుకుందని, ఇప్పుడు మరోసారి బీజేపీ జెండా గద్దెను కూల్చివేయడం చూస్తుంటే ఒకే వర్గం నుంచి పదేపదే ఇలాంటి చర్యలు జరుగుతున్నాయనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి దోషులను గుర్తించి, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీజేపీ జెండాను కూల్చివేయగలరేమో కానీ బీజేపీ కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని మాత్రం కూల్చలేరు.ఒక్క గద్దె కూల్చితే వంద గద్దెలు నిర్మిస్తాం ఒక్క జెండాను దింపితే వంద జెండాలు ఎగురవేస్తాం బీజేపీ పోరాటం ఆగదు కార్యకర్తల అడుగు వెనక్కి తగ్గదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి,గుర్రపు నరేష్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్ రావు,ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం క్రాంతికుమార్ తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల కూతురితో బావిలో దూకిన తల్లి.. ఇద్దరూ మృతి

**లింగాపూర్లో విషాద ఘటన**

**మన దునియాదండేపల్లి, ఆగస్టు 30:**





మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గోట్ల లచ్చన్న కుమార్తె గోట్ల రజిత తన ఆరేళ్ల కుమార్తెను నడుముకు కట్టుకుని బావిలో దూకినట్లు సమాచారం.ఈ ఘటనలో తల్లి రజితతో పాటు ఆరేళ్ల చిన్నారి మృతి చెందినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. తల్లి, కుమార్తె మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను వెలికితీసేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఘటనకు గల కారణాలు, కుటుంబ పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడికావాల్సి ఉంది.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్- పీజీ పరీక్షలు!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:ఆగస్టు 30**



తెలంగాణ జిల్లాల్లో నిర్వహించిన నీట్- పీజీ ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతం గా ముగిశాయి, దేశవ్యాప్తంగా 2,73,183 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 1,300 కేంద్రాల్లో ఎగ్జా మ్? నిర్వహించారు. ఇక తెలంగాణలో 17,627 మంది దరఖాస్తు చేసుకోగా, రాష్ట్రవ్యాప్తంగానూ 56 కేంద్రాల్లో నీట్ ప్రశాంతంగా ముగిసింది. కరీంనగర్ జిల్లాల్లో నిర్వహించిన నీట్ పీజీ 2026 పరీక్ష పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి, పరీక్షల నిర్వాహణను ఆది వారం జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా, కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ అలం, సంయుక్తంగా పర్యవేక్షించారు కరీంనగర్ జిల్లాలో తిమ్మాపూర్ మండలం నాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ ఏర్పాట్లు ను భద్రత చర్యలు పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థుల ప్రవేశం, సీసీ కెమెరా లు పర్యవేక్షణ, బయోమెట్రిక్, ధ్రువీకరణ త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. మంథని జేఎన్టీయూ లో నీట్ పీజీ పరీక్ష :పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో నీట్ పీజీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మంథని జేఎన్టీయూ కళాశాలలో 100 మంది విద్యార్థులకు గాను 98 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అభ్యర్థులను ఉదయం 7:30 నుంచి 8:45 వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థుల ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు, ఎంబీబీఎస్ క్వాలి ఫికేషన్ సర్టిఫికెట్, అడ్మిట్ కార్డును క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమ తించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 30**

అల్పపీడనం దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండటంతో రానున్న 24 నుంచి 48 గంటల్లో ఇది మరింత బలపడే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

**తెలంగాణలో విస్తారంగా వర్షాలు..**

తెలంగాణపై కూడా అల్పపీడన ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో రానున్న 24 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల సమయంలో చెట్ల కింద గానీ, శిథిలావస్థలో ఉన్న భవనాల వద్ద గానీ ఆశ్రయం పొందవద్దని అధికారులు సూచించారు.

**హైదరాబాద్ నగరంలో వాతావరణం!**

రాజధాని హైదరాబాద్లో ఆదివారం ఉదయం నుంచే ఆకాశం పూర్తిగా మేఘావృతమై చల్లని వాతావరణం నెలకొంది. నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, కొన్నిచోట్ల ఈదురుగాలులతో కూడిన ఉరుముల జల్లులు పడే అవకాశముంది. జీహెచ్ఎంసీ పరిధిలోని ట్రాఫిక్ పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టారు. నగరవాసులు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ప్రయాణాల సమయంలో వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## సెప్టెంబర్ 1 నుంచి నైట్ షిఫ్ట్ బస్సులు ప్రారంభం!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 30**



భాగ్యనగర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. అర్ధరాత్రి వేళల్లో ప్రజా రవాణా కు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి రాత్రి పూటకూడా ఆర్టీసీ సేవలను ప్రారంభిస్తు న్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్ నగరం లో ప్రస్తుతం ఉదయం 5 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకే ఆర్టీసీ బస్సులు అందుబా టులో ఉంటున్నాయి. అర్ధరాత్రి దాటాక డ్యూటీలు ముగించు కుని ఇళ్లకు వెళ్లే ఐటీ ఉద్యోగులు, ఇతర రంగాల కార్మికులు రవాణా సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి అర్ధరాత్రి వేళ నగరానికి చేరుకునే ప్రయాణికులు సొంత ఇళ్లకు వెళ్లడానికి ప్రైవేట్ ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయిం చి వేలకు వేలు తగలే యాల్సి వస్తోంది. ప్రయాణికుల ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ యాజమాన్యం నిరంతర బస్సు సర్వీసులను అందుబాటులోకి తేనుంది. కోఠి, సికింద్రాబాద్ నుంచి పటాన్‌చెరు రూట్లలో సమయాలు ప్రధాన రద్దీ ప్రాంతా లను అనుసంధాని స్తూ ఆర్టీసీ ఈ నైట్ సర్వీసులను ప్రవేశపెడుతోంది. కోఠి నుంచి పటాన్‌చెరు (222ూా) రూట్‌లో మొత్తం నాలుగు బస్సులు తిరుగుతా యి. కోఠి నుంచి తొలి బస్సు రాత్రి 11.40 గంటలకు బయలు దేరుతుంది. చివరి బస్సు తెల్లవారుజామున 4.30 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఇక సికింద్రాబాద్ నుంచి పటాన్‌చెరు (219) మార్గంలో మొదటి సర్వీస్ రాత్రి 11.20 గంటలకు, చివరి సర్వీస్ తెల్లవారు జామున 3.00 గంట లకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయలుదేరుతుంది.

## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?

ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎన్త్ర పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.

# తెలంగాణలో వేడెక్కిన రాజకీయం..

**వెయ్యి రోజుల పాలనపై..**

**సమరశంఖం పూరించిన విపక్షాలు!**

**తిప్పికొట్టేందుకు రెడీ అవుతున్న కాంగ్రెస్**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 30**




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే లక్ష్యంగా పోరుబాట పట్టేందుకు విపక్షాలు రెడీ అయ్యాయి. వెయ్యి రోజులైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అధికార పార్టీ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ఆందోళనలకు సిద్ధమవుతున్నది.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరాహార దీక్షలు చేయాలని బీజేపీ నిర్ణయించింది. అయితే రెండు పార్టీలూ సర్కారుపై దుష్ప్రచారం చేస్తున్నాయంటూ.. వాటిని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ప్రణాళికలు రచించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, హామీల అమలు, ప్రధాన సమస్యలపై వాస్తవాలను వివరించడానికి అసెంబ్లీ సమావేశాలను వినియోగించుకోవాలని భావిస్తున్నది.

**వెయ్యి రోజుల పాలనపై..**

సెప్టెంబర్ 2వ తేదీకి కాంగ్రెస్ పాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకుంటున్నది. ఈ నేపథ్యంలో వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు వెయ్యి రోజులైనా అమలు చేయలేదనే నినాదంలో ప్రజల్లోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతున్నది. వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసంపై వినూత్న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. నెరవేరని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని కార్యకర్తలకు పార్టీ పిలుపునిచ్చింది. వచ్చే నెల ఒకటో తేదీన తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేయనున్నారు. రెండో తేదీ నుంచి వరుసగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమాల విజయవంతంపై ఎక్కడికక్కడ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 2న ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, హామీల మోసాన్ని గుర్తుచేస్తూ భారీ ఫ్లెక్సీల ప్రదర్శన, ప్రజలకు బాకీ ఉన్న హామీలతో ఇంటింటికీ బాకీ కార్డులను పంపిణీ చేయనున్నారు. ఇలా సెప్టెంబర్ 10వ తేదీన ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ సంఘీభావంతో నిరసన కార్యక్రమాలను ముగించనున్నది.

**బీజేపీ ఆందోళనలు..**

రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట పట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఇటీవల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు రెండు రోజుల పాటు దీక్ష చేశారు. వచ్చే నెల 5, 6 తేదీల్లో '22ఏ' నిషేధిత భూముల సమస్యపై బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి రెండు రోజుల దీక్ష చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత 7న బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మహా ధర్నా చేయనున్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ యాత్ర త్వరలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇలా సెప్టెంబర్‌లో వరుస కార్యక్రమాలను చేపట్టనున్నారు.

**తిప్పికొట్టేందుకు రెడీ అవుతున్న కాంగ్రెస్**

బీఆర్ఎస్, బీజేపీ ఆరోపణలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ రెడీ అవుతున్నది. కేంద్రంలోని బీజేపీ పన్నెండేండ్ల పాలన, గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనపై అసెంబ్లీలో చర్చిద్దామని ఇప్పటికే పలు బహిరంగసభలు, మీడియా సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. దీనిపై విపక్షాల నుంచి సరైన స్పందన రాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వేటినీ నిలిపివేయలేదని, అదే సమయంలో కొత్త పథకాలను ప్రకటించి అమలు చేస్తున్నామని గుర్తుచేస్తున్నది. వీటిని సరిగా చెప్పుకోలేకపోతున్నామని స్వయంగా సీఎం రేవంత్ పలుమార్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలు.. రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

## ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?



ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# జడ్డూ నో బాల్స్‌పై గవాస్కర్ ఫైర్.. బౌలర్‌తో పాటు కోచ్‌కూ జరిమానా వేయాలన్న సన్నీ!

**శ్రీలంకతో టెస్టులో జడేజా పదేపదే నో బాల్స్ వేయడంపై సన్నీ ఆగ్రహం**

**2021 నుంచి జడేజా 85కి పైగా నో బాల్స్ వేశాడని గణాంకాల వెల్లడి**

**టెస్టుల్లో ఫ్రీ హిట్ ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకించిన సునీల్ గవాస్కర్**

**నో బాల్ వేసిన బౌలర్‌తో పాటు బౌలింగ్ కోచ్‌కూ జరిమానా విధించాలని సూచన**

**జరిమానా డబ్బుతో టీమ్ డిన్నర్ ఏర్పాటు చేయాలన్న గవాస్కర్**





శ్రీలంకతో జరిగిన రెండో టెస్టు డ్రాగా ముగిసినప్పటికీ, టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ప్రదర్శన, ముఖ్యంగా అతని క్రమశిక్షణారాహిత్యంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిరీస్ ఆసాంతం పదేపదే క్రీజు దాటి బంతులు విసిరిన జడేజా తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశాడు. కేవలం ఆటగాడికే కాకుండా, బౌలింగ్ కోచ్‌కు కూడా జరిమానా విధించాలని సన్నీ సంచలన సూచన చేశాడు. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో రవీంద్ర జడేజా పలుమార్లు నో బాల్స్ వేశాడు. గణాంకాల ప్రకారం.. 2021 నుంచి ఇప్పటివరకు అతను 85కి పైగా నో బాల్స్ వేశాడంటే అతని బౌలింగ్‌లో క్రమశిక్షణ ఎంతగా లోపించిందో అర్థం చేసుకోవచ్చు. జడేజానే కాకుండా, అరంగేట్ర స్పిన్నర్ సారాంశ్ జైన్ కూడా రెండో టెస్టులో అనేక నో బాల్స్ వేసి నిరాశపరిచాడు. ఈ వ్యవహారంపై భారత స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే స్పందిస్తూ.. "టెస్టుల్లో కూడా నో బాల్స్‌కు ఫ్రీ హిట్ పెడితే బౌలర్లు జాగ్రత్త పడతారేమో" అని సరదాగా వ్యాఖ్యానించాడు. అయితే, కోచ్ వ్యాఖ్యలపై సునీల్ గవాస్కర్ తీవ్రంగా మండిపడ్డాడు. "టెస్టు క్రికెట్‌లో బ్యాటర్లకు పరుగులు చేయడం ఇప్పటికే చాలా సులభంగా మారింది. ఓవర్‌కు రెండు బౌన్సర్ల పరిమితి, బౌండరీ లైన్లను దగ్గరకు జరపడం వంటివి ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఫ్రీ హిట్‌లు ప్రవేశపెట్టి బ్యాటింగ్‌ను మరింత సులభతరం చేయొద్దు" అని గవాస్కర్ ఘాటుగా పేర్కొన్నాడు. నో బాల్స్ వేయకుండా ఉండటం అనేది పూర్తిగా ఆటగాళ్ల నియంత్రణలో ఉండే అంశమని, టేప్ మెజర్‌తో రనప్ మార్క్ చేసుకునే ఈ ఆధునిక రోజుల్లో ఇలాంటి పొరపాట్లకు క్షమాపణలు ఉండవని స్పష్టం చేశాడు. ఈ సమస్యకు పరిష్కారంగా గవాస్కర్ కొన్ని ఆసక్తికర సూచనలు చేశాడు. "నో బాల్ వేసిన ఆటగాడికి భారీ జరిమానా విధించాలి. అదే తప్పు మళ్లీ పునరావృతం చేస్తే ఆ జరిమానాను రెట్టింపు చేయాలి. అంతటితో ఆగకుండా, ఆటగాడి జరిమానాలో సగం మొత్తాన్ని బౌలింగ్ కోచ్‌కు కూడా విధించాలి. అప్పుడే బాధ్యత పెరుగుతుంది" అని అన్నాడు. ఈ జరిమానాల ద్వారా వసూలైన మొత్తంతో సిరీస్ చివరలో టీమ్ సభ్యులందరికీ డిన్నర్ ఏర్పాటు చేయవచ్చని, ఇది జట్టులో బంధాన్ని మరింత పెంచుతుందని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. అంతేకాకుండా ఫీల్డింగ్‌లో త్రోను బ్యాకప్ చేయకపోవడం వంటి ఇతర చిన్న పొరపాట్లకు కూడా జరిమానాలు విధించే ఆలోచనను జట్టు సభ్యులు ఓటింగ్ ద్వారా నిర్ణయించుకోవచ్చని, ఇది ఒక సరదా కార్యకలాపంగా మారుతుందని పేర్కొన్నాడు.

# స్టార్ ఆటగాడే.. కానీ 1300 రోజులుగా ఒక్క సెంచరీ లేదు!



పాకిస్థాన్ స్టార్ బ్యాటర్, పరుగుల యంత్రం బాబర్ అజామ్ టెస్టు క్రికెట్‌లో సెంచరీల కరవుతో ఇబ్బంది పడుతున్నాడు. ఒకప్పుడు అలవోకగా సెంచరీలు బాదిన అతను, గత 1300 రోజులకు పైగా మూడంకెల స్కోరును అందుకోలే కపోయాడు. 2022 డిసెంబర్ 26న కరాచీలో న్యూజిలాండ్‌పై చివరిసారిగా సెంచరీ (161) నమోదు చేసిన బాబర్, అప్పటి నుంచి 17 టెస్టుల్లో 36 ఇన్నింగ్స్‌లు ఆడినా ఒక్క శతకం కూడా చేయలేకపోయాడు. 2022లో బాబర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఆ ఏడాది ఏకంగా 1,184 టెస్టు పరుగులు సాధించి, నాలుగు సెంచరీలు నమోదు చేశాడు. అయితే, ఆ తర్వాత అతని సెంచరీల ప్రవాహానికి అడ్డుకట్ట పడింది. స్వదేశంలో, విదేశీ పర్యటనల్లో, కెప్టెన్సీ మార్పుల మధ్య కూడా అతని సుదీర్ఘ నిరీక్షణ కొనసాగుతూనే ఉంది. మంచి ఆరంభాలు లభించినా వాటిని సెంచరీలుగా మలచడంలో విఫలమవుతున్నాడు. ఈ సుదీర్ఘ కరవు సమయంలో బాబర్ పలుమార్లు సెంచరీకి చేరువగా వచ్చాడు. 2024లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 81 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇక ఈ ఏడాది (2026) వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో అయితే సెంచరీ ఖాయమనిపించింది. అద్భుతంగా ఆడి 88 పరుగులకు చేరుకున్న దశలో, సమన్వయ లోపం కారణంగా దురదృష్టవశాత్తు రనౌట్ అయి కేవలం 12 పరుగుల తేడాతో శతకాన్ని చేజార్చుకున్నాడు. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లోనూ బాబర్ వైఫల్యం కొనసాగుతోంది. వేలి గాయం కారణంగా తొలి టెస్టుకు దూరమైన అతను, లార్డ్స్‌లో జరిగిన రెండో టెస్టులో 8, 6 పరుగులకే పరిమితమయ్యాడు. అయితే, బాబర్ పూర్తిగా ఫామ్ కోల్పోయాడని చెప్పలేం. ఎందుకంటే ఈ సమయంలోనూ అతను పలు అర్ధ సెంచరీలు సాధించి మంచి టచ్‌లోనే కనిపించాడు. వెస్టిండీస్ సిరీస్ తర్వాత ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లోకి కూడా తిరిగి వచ్చాడు. కానీ, కీలకమైన పదో టెస్టు సెంచరీ మాత్రం అతనికి అందని ద్రాక్షలా ఊరిస్తూనే ఉంది. ఈ నిరీక్షణకు ఎప్పుడు తెరపడుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఆ కోచ్ లు విషపూరితం.. బాబర్ వైఫల్యాలకు వారే కారణం: పాక్ మాజీ క్రికెటర్ యూసుఫ్ మండిపాటు

**బాబర్ అజామ్ ఫామ్ కోల్పోవడానికి కోచ్‌లే కారణమన్న మహ్మద్ యూసుఫ్**

**జట్టులోని కొందరు కోచ్‌లు ఆటకు విషం లాంటివారని తీవ్ర విమర్శలు**

**2022 డిసెంబర్ నుంచి టెస్టుల్లో సెంచరీ చేయలేకపోయిన బాబర్**

**ఆటగాళ్ల టెక్నిక్‌లోని లోపాలను సరిదిద్దడంలో కోచ్‌లు విఫలమయ్యారని ఆరోపణ**

**ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లోనూ పాకిస్థాన్ పేలవ ప్రదర్శన**

పాకిస్థాన్ టెస్ట్ కెప్టెన్ బాబర్ అజామ్ సుదీర్ఘకాలంగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతుండటంపై ఆ దేశ మాజీ క్రికెటర్ మహ్మద్ యూసుఫ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. బాబర్ ఫామ్ కోల్పోవడానికి, అతని టెక్నిక్‌లోని లోపాలను సరిదిద్దుకోలేకపోవడానికి జట్టులోని 'కొందరు కోచ్‌లే' కారణమంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. వారిని "ఆటకు విషం లాంటి వారు" అని అభివర్ణిస్తూ సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో బాబర్ అజామ్ ఔటైన తీరును కామెంటేటర్ నాసిర్ హుస్సేన్ విశ్లేషించిన వీడియోను షేర్ చేస్తూ మహ్మద్ యూసుఫ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "కొన్నేళ్ల క్రితమే నేను ఈ విషయంపై హెచ్చరించాను. కానీ, బాబర్ చుట్టూ ఉన్న కొందరు నాసిరకం కోచ్‌లు అతనిలోని లోపాలను సరిదిద్దుకోవడానికి అనుమతించలేదు. సులభంగా పరిష్కరించగల సమస్యను కూడా వారు పట్టించుకోలేదు. ఆ వైఫల్యమే ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్‌ను ఈ పతనానికి లాగింది" అని యూసుఫ్ ఎక్స్‌లో పేర్కొన్నాడు. "ఈ కోచ్‌లు ఆట పట్ల విషపూరితమైన వారు. వారికి విజన్ లేదు, పురోగతిని అడ్డుకుంటారు, ప్రతిభావంతులైన ఆటగాళ్లను తప్పుదోవ పట్టిస్తారు. మన క్రికెటర్లు ఎవరి మాట వినాలో నేర్చుకోకపోతే వారి కెరీర్లు అనుకున్నదానికంటే ముందే ముగుస్తాయి. మన ఆటగాళ్ల బలహీనమైన టెక్నిక్ ఇప్పుడు బంగ్లాదేశ్ నుంచి ఇంగ్లండ్ వరకు బట్టబయలైంది" అని మండిపడ్డాడు. 2022 డిసెంబర్ తర్వాత బాబర్ అజామ్ ఇప్పటివరకు టెస్టుల్లో శతకం నమోదు చేయలేదు. అనేకసార్లు సెంచరీకి చేరువగా వచ్చినప్పటికీ విఫలమయ్యాడు. అతని ఫామ్‌తో పాటు పాకిస్థాన్ జట్టు ప్రదర్శన కూడా దారుణంగా ఉంది. విదేశాల్లో ఆడిన గత 10 మ్యాచ్‌ల్లో పాక్ 9 ఓడిపోయింది. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరుగుతున్న టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పాక్ కేవలం 110 పరుగులకే కుప్పకూలింది. పేలవ ఫామ్ కారణంగా 2023 చివర్లో కెప్టెన్సీ కోల్పోయిన బాబర్‌ను, షాన్ మసూద్ సారథ్యంలోనూ జట్టు వైఫల్యాలు కొనసాగడంతో 2026 జులైలో తిరిగి కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే.



# దులీప్ ట్రోఫీలో చారిత్రక ఘట్టం.. 15 ఏళ్లకే కెప్టెన్‌గా వైభవ్ సూర్యవంశీ

**దులీప్ ట్రోఫీ సెమీస్‌లో ఈస్ట్ జోన్ కెప్టెన్‌గా 15 ఏళ్ల వైభవ్**

**కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు గాయం కావడంతో అనూహ్యంగా బాధ్యతలు**

**సీనియర్ ఆటగాళ్లు షమీ, ముఖేష్ ఉన్న జట్టుకు సారథ్యం**

**భవిష్యత్ నాయకుడిగా తీర్చిదిద్దేందుకే వైస్ కెప్టెన్సీ అన్న సెలక్టర్లు**

**భారత ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరుదైన ఘట్టంగా నమోదు**

భారత దేశవాళీ క్రికెట్‌లో ఒక చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. కేవలం 15 ఏళ్ల వయసున్న యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ, దులీప్ ట్రోఫీ వంటి ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో ఈస్ట్ జోన్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. బెంగళూరు వేదికగా సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న సెమీ ఫైనల్ మ్యాచ్‌లో రెగ్యులర్ కెప్టెన్ ఇషాన్ కిషన్ గాయపడటంతో, వైస్ కెప్టెన్‌గా ఉన్న వైభవ్ ఈ అనూహ్య బాధ్యతలను స్వీకరించాడు. మ్యాచ్‌లో సెంట్రల్ జోన్ ఇన్నింగ్స్ 19వ ఓవర్ సందర్భంగా ఈ సంఘటన చోటుచేసుకుంది. వికెట్ కీపింగ్ చేస్తున్న ఇషాన్ కిషన్ కుడి చేతి మణికట్టుకు బంతి బలంగా తాకింది. మైదానంలోనే ఫిజియోలు ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ, నొప్పి తీవ్రంగా ఉండటంతో అతను మైదానాన్ని వీడాల్సి వచ్చింది. అనంతరం అతని చేతికి పెద్ద కట్టుతో డగౌట్‌లో కనిపించాడు. దీంతో ఇషాన్ స్థానంలో కుమార్ కుశాగ్ర వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపట్టగా, కెప్టెన్సీ పగ్గాలు 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ చేతికి వచ్చాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇంత చిన్న వయసులో ఒక సీనియర్ జట్టుకు నాయకత్వం వహించడం ఒక అరుదైన రికార్డుగా నిలిచింది. వాస్తవానికి, ఈ టోర్నీకి ముందు వైభవ్ సూర్యవంశీని వైస్ కెప్టెన్‌గా నియమించడంపై దేశవాళీ క్రికెట్ వర్గాల్లో కొంత చర్చ జరిగింది. అయితే, ఈస్ట్ జోన్ సెలక్టర్లు తమ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. స్వల్పకాలిక అవసరాల కోసం కాకుండా భవిష్యత్ నాయకుడిగా తీర్చిదిద్దేందుకే ఈ కుర్రాడికి ఈ బాధ్యతలు అప్పగించామని స్పష్టం చేశారు. 2024 ఆరంభంలోనే ఫస్ట్ క్లాస్ అరంగేట్రం చేసిన వైభవ్‌కు ఇది కేవలం పదో ఫస్ట్ క్లాస్ మ్యాచ్, రెండో దులీప్ ట్రోఫీ మ్యాచ్ మాత్రమే. అనూహ్యంగా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పటికీ, వైభవ్ ఏమాత్రం తడబడలేదు. మైదానంలో ఉన్న ఆటగాళ్లందరిలో తానే చిన్నవాడైనా, మహ్మద్ షమీ, ముఖేష్ కుమార్, అభిమన్యు ఈశ్వరన్ వంటి అంతర్జాతీయ, దేశవాళీ అనుభవజ్ఞులతో కూడిన జట్టును సమర్థంగా నడిపించాడు. లంచ్ విరామానికి సెంట్రల్ జోన్‌ను 81 పరుగులకే 3 వికెట్లు కోల్పోయేలా చేయడంలో తన వ్యూహాలను అమలు చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన బౌలర్లకు ఫీల్డింగ్ సెట్ చేస్తూ, యువ కెప్టెన్ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇషాన్ కిషన్ గాయం నుంచి ఎంత త్వరగా కోలుకున్నా, ఈ మ్యాచ్ మాత్రం భారత క్రికెట్‌లో వేగంగా ఎదుగుతున్న వైభవ్ సూర్యవంశీ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# రెండో వారంలోనూ తగ్గని 'ఇరుముడి' జోరు... రికార్డు స్థాయిలో టికెట్ల అమ్మకాలు!



మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద తన పట్టును ఏమాత్రం వదలడం లేదు. దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన ఈ సినిమా, విడుదలైన రెండో వారంలోకి ప్రవేశించినా వసూళ్ల పరంగా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. కొత్త సినిమాల నుంచి పోటీ ఉన్నప్పటికీ, 'ఇరుముడి' ప్రేక్షకుల ఆదరణను నిలబెట్టుకుంటూ ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ముఖ్యంగా రెండో శనివారం ఈ చిత్రం నమోదు చేసిన టికెట్ అమ్మకాలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి.రెండో వారంలోకి అడుగుపెట్టిన తర్వాత కూడా సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. దీనికి నిదర్శనంగా ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో రెండో శనివారం ఒక్కరోజే ఏకంగా 3.76 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. సాధారణంగా రెండో వారంలో సినిమాల జోరు తగ్గుతుంది. కానీ, 'ఇరుముడి' మాత్రం వారాంతం మొదలవగానే మళ్లీ పుంజుకుంది. రెండో వారంలో రోజువారీ టికెట్ల అమ్మకాలను పరిశీలిస్తే, శుక్రవారం (8వ రోజు) 3.34 లక్షల టికెట్లు అమ్ముడవగా, శనివారం (9వ రోజు) ఆ సంఖ్య 3.76 లక్షలకు చేరడం సినిమాపై ఉన్న ఆసక్తిని స్పష్టం చేస్తోంది. వారంలో మిగిలిన రోజులతో పోలిస్తే రెండో శనివారమే అత్యధిక టికెట్లు అమ్ముడవడం విశేషం.తెలుగు రాష్ట్రాల్లోని అనేక కేంద్రాల్లో 'ఇరుముడి' మంచి ఆక్యుపెన్సీతో ప్రదర్శితమవుతోంది. ముఖ్యంగా వీకెండ్స్‌లో కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు వస్తుండటం సినిమాకు మరింత బలాన్నిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను అధిగమించినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తొలి వారంలో భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా, రెండో వారంలోనూ అదే ఊపును కొనసాగించడం రవితేజ కెరీర్‌కు మరో కలిసొచ్చే అంశం. శనివారం నాటి స్పందనను బట్టి చూస్తే, ఆదివారం కూడా వసూళ్లు భారీ స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# డీఎస్పీ 'ఎల్లమ్మ'లో హీరోయిన్ ఫిక్స్.. యంగ్ బ్యూటీకి జాక్‌పాట్!

**బలగం దర్శకుడు వేణు దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఎల్లమ్మ'**

**హీరోగా నటిస్తూ సంగీతం అందిస్తున్న దేవిశ్రీ ప్రసాద్**

**కథానాయికగా యంగ్ బ్యూటీ అనంతిక సనిల్‌కుమార్ ఎంపిక**

**జానపద కళాకారుల ఆత్మగౌరవ పోరాటమే ఈ చిత్ర కథాంశం**

**దిల్ రాజు నిర్మాణంలో భారీ అంచనాలతో రూపొందుతున్న సినిమా**

'బలగం' చిత్రంతో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'ను ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రం ద్వారా కథానాయకుడిగా పరిచయం అవుతుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. 'మ్యాడ్', '8 వసంతాలు' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ బ్యూటీ అనంతిక సనిల్‌కుమార్‌ను కథానాయికగా ఖరారు చేసినట్లు సమాచారం.ఈ పాత్ర కోసం చిత్ర బృందం సాయిపల్లవి, కీర్తి సురేష్, మృణాల్ ఠాకూర్ వంటి పలువురు ప్రముఖ హీరోయిన్ల పేర్లను పరిశీలించింది. అయితే, చివరికి అనంతికతో ప్రత్యేకంగా లుక్ టెస్ట్, ఫోటోషూట్ నిర్వహించారు. ఆమె నటన, లుక్స్‌పై దర్శకుడు వేణు, నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడంతో ఆమెనే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.ఈ చిత్రంలో దేవిశ్రీ ప్రసాద్ 'పర్షి' అనే డప్పు కళాకారుడి పాత్రలో కనిపించనున్నారు. 'బలగం' తరహాలోనే ఈ సినిమా కూడా గ్రామీణ సంస్కృతి, మానవ సంబంధాల పునాదులపై రూపుదిద్దుకుంటోంది. గ్రామ దేవత ఎల్లమ్మను నమ్ముకుని, తరతరాలుగా జానపద కళలతో జీవనం సాగించే కళాకారుల జీవితమే ఈ చిత్ర కథాంశం. సమాజంలో కళాకారులు ఎదుర్కొనే వివక్ష, అవమానాలను అధిగమించి తమ ఆత్మగౌరవాన్ని ఎలా నిలబెట్టుకున్నారనే సంఘర్షణను దర్శకుడు వేణు అత్యంత సహజంగా, భావోద్వేగభరితంగా చూపించనున్నారు.ఒకవైపు కథానాయకుడిగా నటిస్తూనే, మరోవైపు ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వయంగా సంగీతం అందిస్తుండటం విశేషం. గ్రామీణ వాతావరణం, జానపద కళల నేపథ్యంతో వస్తున్న 'ఎల్లమ్మ' చిత్రం, ప్రేక్షకులకు మరో గొప్ప అనుభూతిని ఇస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి







# తిరిగి షూటింగ్‌కు సిద్ధమైన రష్మిక.. ఇంట్లో గడిపిన రోజుల్ని మిస్సవుతా అంటూ పోస్ట్

'పుష్ప' బ్యూటీ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఇటీవలే ఎదురైన తుంటి గాయం కారణంగా కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్న ఆమె, త్వరలోనే తిరిగి కెమెరా ముందుకు రానున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ఇంట్లో గడిపిన సరదా క్షణాలను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు."త్వరలోనే తిరిగి పనిలోకి వెళుతున్నాను. ఈ సమయాన్ని నేను కచ్చితంగా మిస్సవుతాను" అని రష్మిక తన పోస్టులో రాసుకొచ్చారు. విశ్రాంతి సమయంలో తాను కుటుంబంతో కలిసి ప్రార్థనలు చేయడం, సినిమాలు చూడటం, పజిల్స్ పూర్తి చేయడం, తన పెంపుడు జంతువులతో ఆడుకోవడం వంటి మధురమైన క్షణాలకు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు.కొద్ది రోజుల క్రితం 'మైసా' అనే తన కొత్త చిత్రం షూటింగ్ సమయంలో రష్మిక తీవ్రమైన తుంటి గాయానికి గురైన విషయం తెలిసిందే. దీంతో ఆమెకు వైద్యులు విశ్రాంతిని సూచించారు. ఈ విరామం తనకు జీవితం పట్ల కొత్త దృక్పథాన్ని ఇచ్చిందని రష్మిక గతంలో పేర్కొన్నారు. "గతంలో తీరిక లేకుండా పనిచేస్తున్నప్పుడు 'నెమ్మదించడం' అనేది భయంగా అనిపించేది. కానీ ఇప్పుడు విశ్రాంతి తీసుకున్నాక, ఆ హడావిడి జీవితమే భయంగా అనిపిస్తోంది. బహుశా ఇదే జీవితం కావచ్చు" అంటూ ఆమె తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. రష్మిక తిరిగి కోలుకుని షూటింగ్‌కు సిద్ధం కావడం పట్ల ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "నువ్వు పూర్తిగా కోలుకుని మళ్లీ పనిలో చేరడం చాలా సంతోషంగా ఉంది" "నిన్ను మళ్లీ తెరపై చూసేందుకు ఎదురుచూస్తున్నాం" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. ఈ అప్‌డేట్‌తో ఆమె అభిమానులు తమ అభిమాన నటిని వెండితెరపై చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# టాక్సిక్'పై నెగెటివిటీ.. తీవ్రంగా స్పందించిన యశ్ తల్లి పుష్ప

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా నటించిన 'టాక్సిక్' చిత్రంపై జరుగుతున్న నెగెటివ్ ప్రచారంపై ఆయన తల్లి పుష్ప తీవ్రంగా స్పందించారు. తన కుమారుడి ఎదుగుదలను చూసి కొందరు కావాలనే కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై పుష్ప మాట్లాడుతూ, "నా కొడుకు టెర్రరిస్ట్ కాదు. అతను కర్ణాటకలోనే పుట్టి పెరిగాడు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగాడు. అతని ఎదుగుదలను చూసి మీకెందుకు భయం? ఎందుకు అతనిపై ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారు?" అని ఆవేదన వ్యక్తం చేశారు. యశ్‌ను ఒక టెర్రరిస్ట్‌తో పోల్చుతూ జరుగుతున్న ప్రచారాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు.గతంలో నిర్మాత అల్లు అరవింద్ "కేజీఎఫ్ కు ముందు యశ్‌ను ఎవరికీ తెలియదు" అని చేసిన వ్యాఖ్యలకు పరోక్షంగా పుష్ప కౌంటర్ ఇచ్చారు. "కేజీఎఫ్ చిత్రంతో యశ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. కానీ, అంతకు ముందే కన్నడలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించాడు. ఇక్కడ అతను అప్పటికే ఒక పెద్ద స్టార్. ఈ విషయం మరిచిపోయి కొందరు మాట్లాడుతున్నారు" అని ఆమె గుర్తుచేశారు. ప్రస్తుతం యశ్ ఎదుర్కొంటున్న పరిస్థితులపై మాట్లాడుతూ, "ఎలాంటి కుట్రలు చేసినా మేము భయపడం. వాటన్నింటినీ ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. నా కొడుకు పడుతున్న కష్టం నాకు తెలుసు. అతడిని దెబ్బతీయాలని చూసే ప్రయత్నాలు ఫలించవు" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. 'టాక్సిక్' సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచే కొన్ని వర్గాలు కావాలనే నెగెటివిటీని వ్యాప్తి చేస్తున్నాయని, దీని వెనుక పెద్ద కుట్రే ఉందని యశ్ అభిమానులు కూడా సోషల్ మీడియాలో ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో యశ్ తల్లి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com